# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక
# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



సోమవారం 04
నవంబర్ 2024 , పేజీలు 05





# క్రీడలు ఎరుగని క్రీడా మైదానాలు

- సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలం
- పట్టించుకోని అధికారులు
- అలంకారప్రాయంగా మారిన క్రీడా ప్రాంగణాలు

**తిర్యాని ,నవంబర్ 3 సూర్య మేజర్ న్యూస్**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లెలలో ఉండే యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాలు అలం కారప్రాయంగా మారుతున్నాయి. మండలంలో 29 గ్రామాలలో గత ప్రభుత్వం అట్టహాసంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. క్రీడాకారులకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయకపోవడంతో పాటు కొన్ని గ్రామాలలో అటవీ ప్రాంతంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం వల్ల నిరుపయాంగంగా మారాయి. ఏ ఒక్క క్రీడా ప్రాంగణంలో కూడా ఆటలు ఆడక పోవడంతో పిచ్చి మొక్కలు, పొదలు మొలచి కనీసం కాలు పెట్టలేని స్థితికి చేరుకుంటున్నాయి. కొన్ని గ్రామాలలో పంట చేనులు పండించే భూమిలో క్రీడా ప్రాంగణం బోర్డులను పెట్టి సరిపెట్టారు. అప్పటి సర్పంచుల పాలనలో అంతో ఇంతో అన్నట్టుగా క్రీడా ప్రాంగణాలు వినియోగంలో ఉండగా, ప్రత్యేక అధికారుల పాలనలో వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. మండలంలో 29 క్రీడా ప్రాంగణాలకు గాను తిర్యాణి మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణం మాత్రమే కొందరు క్రీడాకారులు వినియోగించుకుంటున్నారు. కొన్ని క్రీడా ప్రాంగణాలలో ఏర్పాటుచేసిన క్రీడా పరికరాలు దొంగలు ఎత్తురుపోగా, మరికొన్నిచోట్ల క్రీడా పరికరాలు లేకపోవడంతో క్రీడాకారులు అటువైపు కన్నెత్తి చూపడం లేదు. కొన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలలో కంది పంట, జొన్న పంట వేసేందుకు వినియోగించుకుంటున్నారు క్రీడ ప్రాంగణాలను పరిశీలించాల్సిన జిల్లా యువజన క్రీడల అధికారులు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో క్రీడ ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి.

### క్రీడాకారులకు సరైన శిక్షణ ఇప్పిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తాం ...కోట్నాక కృష్ణ తేజ




నా పేరు కోట్నాక కృష్ణ తేజ నేను జాతీయస్థాయిలో షాట్ పుట్ లో ద్వితీయ స్థానంలో బహుమతి సాధించాను, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చేసి యువ క్రీడాకారులకు సరైన శిక్షణ ఇప్పిస్తే జాతీయ స్థాయిలో మరింత ఉత్తమ ప్రతిభను కనబరుస్తాం, ఆ విధంగా ప్రభుత్వం అధికారులు చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నాం.

### క్రీడా ప్రాంగణాలు ఊరికి దూరంగా ... తిర్యాణి ఎంపీడీవో.వేముల మల్లేష్



అప్పుడు నిర్మించిన క్రీడా ప్రాంగణాలు ఊరికి దూరంగా ఉండడం రాళ్లు, రప్పలతో అణువుగా లేకపోవడంతో క్రీడ ప్రాంగణాలు వినియోగం లోకి రాలేదని, త్వరలోనే రెవెన్యూ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయా గ్రామాల పెద్దలతో మాట్లాడి అనువైన క్రీడ ప్రాంగణాలను నిర్మాణం చేపట్టి యువ క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువస్తాం.


# పంచాయతీ ఎన్నికల నగారా మ్రోగకముందే ప్రారంభమైన ప్రచారాలు





- నేనంటే నేనంటున్న సర్పంచ్ అభ్యర్థులు

**జన్నారం, నవంబర్ 02, సూర్య మేజర్ న్యూస్ :**





జన్నారం మండలంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం అప్పుడే ప్రారంభమైంది. “ఆయి లేదు సోయి లేదు కొడుకు పేరు సోమలింగం” అన్నట్లుంది జన్నారం మండల పరిస్థితి. తెలంగాణ ప్రభుత్వం పాత రిజర్వేషన్లకు స్వస్తి పలికి కొత్త రిజర్వేషన్లను ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కరాకండిగా చెప్పినప్పటికీ ఖాదర్ చేయకుండా మండలంలోని 29 పంచాయతీలలో సర్పంచ్ ల పదవికి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజలను మచ్చిక చేసుకోవడానికి పడరాని పట్లు పడుతున్నారు. ఈనెల 6 నుంచి తెలంగాణ ప్రభుత్వం బీసీ గణన ప్రారంభించుటకు సన్నాహాలు చేసింది. నవంబర్ నెల చివరి వరకు ఎన్నికల అధికారులు అన్ని రకాలుగా సిద్ధం చేసుకుని డిసెంబర్ నెలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పలువురు మండల అధికారులు చెపుతున్నారు. డిసెంబర్ చివరిలో లేదా జనవరి మొదటి వారంలో ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవడంలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వం ఏదో ఒక కుంటి సాకుతో పాత రిజర్వేషన్ల తోనే ఎన్నికలు నిర్వహిస్తే తామే మళ్ళీ పోటీలో ఉంటామని తాజా మాజీ సర్పంచ్లు కొందరు ఖరాఖండిగా చెబుతున్నారు. ఒకవేళ రిజర్వేషన్లు మారితే కొత్త ముఖాలు తెరపైకి రావడానికి సిద్ధమవుతున్నారు. మండలానికి ముఖద్వారమైన పొనకల్ మేజర్ పంచాయతీ పై ప్రముఖుల దృష్టి ప్రత్యేకంగా ఉంది. పాత రిజర్వేషన్ ప్రకారమైతే తాజా మాజీ ప్రజా ప్రతినిధులే రణరంగంలో ఉండడానికి సిద్ధమవుతున్నారు. తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ ల పేర్లు ప్రముఖంగా వినబడుతున్నాయి. తెల్లవారితే చాలు తమ తమ అనుచరులతో సమావేశాలు నిర్వహించడంతో పాటు సాయంత్రం విందు వినోదాలతో మచ్చిక చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. వీరిద్దరూ మాత్రం ఎంత ఖర్చు అయినా పర్వాలేదు పోటీలో ఉండటమే తరువాయి అంటూ ముందుకు సాగుతున్నారు. అనుచర వర్గాన్ని ప్రచారంలో దించుతున్నారు. అలాగే మాజీ వికాస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అంజిత్ రావుతో పాటు, నిర్మల్ నీటిపారుదల శాఖ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న గడ్డం శ్రీనివాస్ జనరల్ స్థానంలో రంగంలో ఉండడానికి సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. మరి రిజర్వేషన్ మారి బీసీ అయినట్లయితే పోటీ తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. ఇలా అయితే మాజీ ఎంపీటీసీ రాగుల శంకర్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కడార్ల నర్సయ్య, మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులు అప్పాల జలపతి, గౌడ సంఘం జిల్లా నాయకులు తాజా మాజీ ఉపసర్పంచ్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, తదితరులు పోటీలో ఉండటానికి ఆసక్తి చూపుతున్నారు. మరి రిజర్వేషన్ ఏ రకంగా ప్రకటించనున్నారో వేచి చూడాల్సిందే.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**గుడిహత్నూర్: నవంబర్ 3 మేజర్ సూరి న్యూస్:**

స్థానిక సంస్థ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని బిజెపి మండల అధ్యక్షుడు కేంద్రే శివ అన్నారు ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు శివ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వాన్నినమోదు కార్యక్రమం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ మండలంలో అత్యధిక బీజేపీ సభ్యత నమోదు చేయాలి, ప్రజల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై పరిపాలన పై ఇంకా విశ్వాసం పెరిగిందని ప్రతి ఒక్క భారతీయుడు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని వారందరినీ కలిసి భారతీయ జనతా పార్టీ కుటుంబంలోకి అందరిని ఆహ్వానించాలి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతు ఇవ్వాలని మన మద్దతు ఇవ్వాలని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మద్దతు ఇవ్వాలని మన మద్దతు ఇంకా పెరిగితే ప్రపంచంలోనే అతిత్యధికము స్థానిక ప్రపంచంలో అత్యధిక స్థానికి మన భారతదేశాన్ని తీసుకపోయే ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కే ఉందని ప్రతి ఒక్కరు కూడా బీజేపీ



సభ్యులుగా చేరాలని కోరారు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అధిక స్థానాలు గెలిపించడానికి ప్రతి ఒక్కరు కార్యకర్తలు సైనికులగా పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు లక్ష్మి కాంత్ నాయకులు వాగ్మారే శైలేందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య నూతన మండల కమిటీ ఎన్నిక



**చింతలమానేపల్లి, నవంబర్ 3, సూర్య మెజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి మోడ్రన్ రైస్ మిల్ వద్ద ఆదివారం ఆర్యవైశ్య నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా మిరియాల కాశయ్య, బండ నందకుమార్, నూకల వెంకటేశ్వర్లు, బోనగిరి శ్రీకాంత్, కొలిపాక మధుకర్. మండల అధ్యక్షులుగా నూకల మొండయ్య, ఉపాధ్యక్షులు గా బండ రమేష్, ప్రధాన కార్యదర్శిగా బండ ప్రకాష్, కోశాధికారిగా ఎలుకా సుదర్శన్, ప్రచార కార్యదర్శిగా రేణిగుంట్ల శ్యాం కుమార్, యువజన సంఘం సభ్యులుగా నూకల శ్రీధర్, బొనగిరి వంశీ, కోట సాయికృష్ణ తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## ఇచ్చోడ సిఐ ఔదార్యం..తల్లి దూరమైన పసి బాబు పాల కోసం ఆవు దూడ అందజేత

**ఇచ్చోడ నవంబర్ 03 సూర్య మేజర్ న్యూస్ :**

బోథ్ నియోజకవర్గ పరిధిలోని తల మడుగు మండలం పల్లి బి గ్రామానికి చెందిన మేస్రం రేణుకా అనే ఆదివాసి గర్భిణీ మహిళ ఇటీవల బాబుకు జన్మనిచ్చి అనారోగ్యంతో మృతి చెందడంతో బాబు పాలకోసం, పోషణ కోసం ఇబ్బందులు తెలుసుకున్న ఇచ్చోడ సిఐ భీమేష్ పసి బాబు తండ్రి మెస్రం మారుతిని ఇచ్చోడ గోశాలకు శనివారం పిలిపించి బాబు పాల కోసం,పోషణ కోసం ఆవు దూడ ను అందజేశారు.సిఐ చేసిన ఈ సహాయానికి మారుతి సిఐకి



ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ గోశాల నిర్వాహకులు ఐద రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి

**శ్రీరాంపూర్, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

ఏ ఐ టి యు సి మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మైనింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలని ఏ ఐ టి యు సి బెల్లంపల్లి రీజియన్ మైనింగ్ స్టాఫ్ సెక్రటరీ వంగరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐ ఈ డి ప్రకారం అండర్ మేనేజర్ పోస్టులు 100 ఖాళీలు ఉన్న కానీ, నోటిఫికేషన్ లో 20 మాత్రమే ప్రకటించారని, మిగిలిన వాటిని ఖచ్చితంగా, నోటిఫికేషన్ లో సంఖ్యను పెంచి భర్తీ చేయగలని, ఓవర్ మెన్, మైనింగ్ సర్దార్, షాట్ ఫైర్ ల యొక్క ఛార్జ్ అలవెన్స్ పెంచాలని, ఏ గ్రేడ్ లో ఉన్న మైనింగ్ స్టాఫ్ వారికి, బంగ్లా కీపప్ అలవెన్స్ ఇవ్వాలని, 2013,2016 బ్యాచ్ జ్టే ఎం ఈ టి లకు హెడ్ ఓవర్మన్, ఓవర్మన్ ప్రమోషన్లు అందరికీ ఎలాంటి షరతులు లేకుండా




ఇవ్వాలని,ఏదైనా కారణంతో మైనింగ్ స్టాఫ్ సభ్యులు మెడికల్ అన్ఫి అయితే ఎటువంటి షరతులు లేకుండా పర్మినెంట్ గా సూటబుల్ జాబ్ ఇవ్వాలని, జే ఎం ఓ పోస్టులకు ఎ 1 గ్రేడ్ లో 6 సంవత్సరాల కాల పరిమితిని శాశ్వతంగా తీసివేసి ఎ గ్రేడ్ లో ఉన్న ఓవర్మాన్ అందరికీ జే ఎం ఓ పోస్టులకు అర్హత కల్పించాలని,ఈ సమస్యల వలన మైనింగ్ స్టాఫ్ సోదరులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు, సింగరేణిలో ఉత్పత్తి,ఉత్పాదకత,రక్షణలో ముందుండి ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లుగా ఉన్న మైనింగ్ స్టాప్ సభ్యుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించగలరని లేనియెడల ఏఐటియుసి మైనింగ్ స్టాప్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ బి పి ఏ రీజియన్ వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యకులు బాలకృష్ణ, మందమర్రి సెక్రటరీ గోపతి సత్యనారాయణ, ఆశిష్, అడ్డూరి శ్రీనివాస్,వెంకటేష్, జిఎం చర్చల ప్రతినిధి చంద్రశేఖర్, రాజేందర్, సామల స్వరూప్, అనుదీప్, కూరూరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకులు

**జైనూర్ నవంబర్ 3 సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే విధంగా గుస్సాడీ దండారి సంబరాలు ఎంతో దోహదపడతాయని తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గేడం గోపీచంద్ అన్నారు. జైనూర్



మండలం కర్ణంగూడ లో దండారి ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ రాబోయే తరాలకు సాంప్రదాయాలు తెలిసేవిధంగా గుస్సాడీ దండారి ఉత్సవాలు ఎంతో కీలకమన్నారు. ఆదివాసీలు సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకులని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, సోపాన్, దినేష్,గణేష్ గిరిజన నాయకులు పాల్గొన్నారు.


## ఆదివాసుల సంస్కృతికి ప్రతీక దండారీ సంబరాలు - గిరిజన ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి - రాథోడ్ రమేష్ బీజేపీ మండల అధ్యక్షులు- జాటోత్ దవిత్ కుమార్

**జైనూర్ నవంబర్ 3 సూర్య మేజర్ న్యూస్**

గుస్సాడి దండారీ ఉత్సవాల్లో పాల్గొని తమవంతు కానుకలను సమర్పించి ప్రత్యేక ఆశీర్వాదాలు అందుకున్న అభ్యుదయ సేవా ఫౌండేషన్ సభ్యులు లింగాపూర్ మాన్కు పటేల్ గొండుగుడా ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని, ఈ సంస్కృతి,



సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఎంతైనా ఉందని అభ్యుదయ సేవా ఫౌండేషన్ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ అన్నారు. అదివారం లింగాపూర్ మండలంలోని మాన్కు పటేల్ గూడ గ్రామాల్లో గుస్సాడీ దండారి ఉత్సవాల్లో పాల్గొని, ఎత్మాసూర్ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పటేల్, మహజనులు పెద్దల ఆశీర్వాదాలు అందుకోవడం జరిగింది.గుస్సాడి దండారి కళా బృందానికి, పంచులకు తమవంతు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా సభ్యులు రాథోడ్ యువరాజ్ టీచర్, రాథోడ్ రమేష్ బీజేపీ మండల అధ్యక్షులు, రాథోడ్ నరేష్, జాధవ్ సుశీల్, దవనె విశ్వకాంత్, జాధవ్ మారుతీ, జాధవ్ నవీన్, పవార్ ఉద్దల్, జాటోత్ దవిత్ కుమార్ హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా చిన్ని కానుకలను సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గిరిజన ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని వారు పేర్కొన్నారు. ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలను ముందుతరాలకు అందించే భాద్యత ముఖ్యంగా నేటి సమాజ పెద్దలు, యవతరంపై ఉందన్నారు. యువత సామాజిక సేవలో ముందుకు రావాలని లింగాపూర్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు రాథోడ్ రమేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ మేశ్రం బాది పటేల్, దేవారీలు, మహాజన పెద్దలు, గ్రామ యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బదిలీ పై వచ్చిన జనరల్ మేనేజర్ కి సన్మానం




**శ్రీరాంపూర్, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:** రామగుండం 2 ఏరియా జనరల్ మేనేజర్గా పనిచేసి బదిలీపై శ్రీరాంపూర్ ఏరియాకు జనరల్ మేనేజర్గా విచ్చేసినటువంటి ఎల్.వి సూర్యనారాయణ ని ఆదివారం ఇన్చార్జి జనరల్ మేనేజర్ టి శ్రీనివాస్‌పూల బొకె తో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్ సత్యనారాయణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి , ఏజిఎం ఫైనాన్స్ మురళీధర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి , ఏజెంట్లు రాముడు , శ్రీధర్, డీజీఎం లు పి అరవింద రావు , చిరంజీవులు , ఆనంద్ కుమార్, డివైసిఎమ్ఓ డాక్టర్ పి రమేష్ బాబు, చేంద్రలింగం , ఏరియా సర్వే అధికారి వెంకటేశం , ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్క రెడ్డి , ఏరియా ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి , పర్చేస్ అధికారి చంద్రశేఖర్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, వివిధ గనుల విభాగాల అధిపతులు మేనేజర్లు, ప్రాజెక్టు ఇంజనీర్లు, గ్రూప్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుని కలిసిన శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్



**శ్రీరాంపూర్, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:** శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్గా పదవీ బాధ్యతలు తీసుకున్న ఎల్ వి సూర్యనారాయణ స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ని, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ జక్క రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డికి సన్మానం


శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి పదవి విరమణ పొందిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్




సాగర్ రావు ఆదివారం నస్పూర్ కాలనీలోని బంగ్లా ఏరియాలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్ వి సూర్యనారాయణ , ఎస్ ఓ టు జి ఎం ఎన్ సత్యనారాయణ , జనరల్ మేనేజర్ సేఫ్టీ బెల్లంపల్లి రీజియన్ రఘు కుమార్, అన్ని విభాగాల అధిపతులు, అన్ని గనుల మేనేజర్లు, అధికారుల సంఘం నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సేవలు దేశ భవిష్యత్ నిర్మాణానికి పునాదులు

**శ్రీరాంపూర్, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:** నేటి సమాజంలో ఉపాధ్యాయ సేవలు దేశ భవిష్యత్తు నిర్మాణానికి పునాదులు అని, మంచిర్యాల ఎంఈఓ మాలవి అన్నారు. గత 36



సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ దుగ్నపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న దేవ ప్రమీల రాణి చక్రధర్ రావు పదవీ విరమణ కార్యక్రమాన్ని మంచిర్యాలలోని ఐ లైఫ్ హోటల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు, ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని, ఉపాధ్యాయ వృత్తి



అత్యంత పవిత్రమైనదని ఆమె కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయుల పట్ల అంకిత భావంతో, అత్యంత గౌరవ మర్యాదలతో ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణమూర్తి, పలువురు ప్రధాన ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కెజీబీవీ స్కూల్‌లో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

**పెంచికల్పేట్ ,3 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలం లోని కేజీబీవీ స్కూల్ లో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తులకు తీసుకుంటున్నట్లు ఖాళీగా ఉన్న పోస్టులు అసిస్టెంట్ కుక్ -01మండల విద్యాధికారి టి రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు అర్హులు 7వ తరగతి పాస్ అయి ఉండి ,మహిళలే అర్హులు.ఏడవ తరగతి మెమో బోనఫైడ్ ఆధార్ కార్డ్ దరఖాస్తు ఫారంతో 2 సెట్లు పెంచికల్పేట్ కస్తూరిబా ప్రిన్సిపాల్ కవిత కు ఈ నెల 8 వ తేదీ సాయంత్రం 5 లోపల అందించాలని తెలియజేశారు.

## ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయండి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

పద్మశాలి సేవా సంఘం పట్టణ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలని సంఘం అధ్యక్షుడు



అనుమండ్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయం వద్ద సంఘ నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6న గుండి రోడ్డు లోని పద్మశాలి సేవా సంఘం భవనంలో ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి పట్టణంలోని పద్మశాలీలు విచ్చేసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం భోజన వసతి కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోమటిపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి అల్లె శ్రీకాంత్, కోశాధికారి సంజీవ్, పద్మశాలీలు చిప్ప సురేష్, చెన్నూరి ప్రకాష్, భోగ మధుకర్, రమేష్, తిరుపతి, శ్రీనివాస్ ,ప్రణయ్ ,మోహన్, సంతోష్, చిన్న ,నారాయణ, రవి, వనం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకర్మ తెలివి కార్యానికి నిత్యావసర సరుకులు అందించి మానవత్వం చాటుకున్న దివ్యశ్రీ పౌండేషన్

**జైనూర్ నవంబర్ 3 సూర్య మేజర్ న్యూస్**

లింగాపూర్ మండలంలోని మోతిపటార్ గ్రామ వాస్తవ్యులు బానోత్ సునితా ఇటీవల క్యాన్సర్ తో మరణించారు. విషయాన్ని తెలుసుకున్న దివ్యశ్రీ ఫౌండేషన్ సామాజిక సేవకులు బానోత్ సునితా పెద్దకర్మ ఆత్మ శాంతి పూజా కార్యానికి చేయూతగా 50కిలోల బియ్యం, 15లీటర్ మంచి నూనె కందిపప్పు 8కేజీ వివిధ



సరకులను దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీన్ నాయక్ సహకారంతో కుటుంబ సభ్యులకు ఆదివారం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. దివ్యశ్రీ ఫౌండేషన్ తరపున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మనోధైర్యానిచ్చారు. భవిష్యత్తులో కూడా దివ్యశ్రీ ఫౌండేషన్ తమ కుటుంబానికి అండగా ఉంటుందని ఫౌండేషన్ సోషల్ మీడియా పవార్ పితా నాయక్ రాథోడ్ రాహుల్ జాదవ్ గజానంద్ తెలిపారు.

## అందుబాటులో విహారయాత్రలు, వివాహాది శుభకార్యాలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు

**ఆసిఫాబాద్ ప్రతినిధి, 3 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని, గమ్యాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరుకోవచ్చని, కార్తీక మాసం పురస్కరించుకొని విహారయాత్రలు, వివాహాది శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులను నడపనున్నట్లు ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ విశ్వనాథ్ అన్నారు. ఆదివారం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఆయన



విలేకరులతో మాట్లాడుతూ ప్రయివేటు వాహనాల్లో ప్రయాణం సురక్షితం కాదని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో ఎంతో అనుభవం కలిగిన డ్రైవర్లు తరచు వాహనాలను ఎలాంటి ప్రమాదాల గురికాకుండా తిప్పుతారన్నారు. ఎలాంటి సందర్భంలోనైనా ప్రయివేట్ వాహనాలను కాకుండా ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకువెళ్ళచ్చని కోరారు. అందరికీ అనుగుణంగా సరసమైన ధరలకు సంస్థ నిర్ణయించిన రేట్లకే బస్సులను అద్దెకి ఇవ్వడం జరుగుతుందన్నారు. డిపో పరిధి లోని ప్రయాణికులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆశాభ వం వ్యక్తం చేశారు. మరింత సమాచా 9959226006, 9441596246,9440464035 నంబర్లలో సంప్రదించాలన్నారు.మంలో డిపో సిబ్బంది, ఉద్యోగులు , పాల్గొన్నారు.

సూర్య
సోమవారం 04 నవంబర్ 2024

## బిజెపి క్రియాశీల సభ్యత్వ నమోదు పత్రాలు అందజేత

**భైంసా రూరల్,నవంబర్ 03,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం వాలేగాం గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు గంగాప్రసాద్ 521 క్రియాశీల సభ్యత్వాలు నమోదు



చేసిన సందర్భంగా ఆయనను నిర్మల్ జిల్లా బిజెపి సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ సిరం సుష్మా రెడ్డి అభినందించి పార్టీ సభ్యత్వ నమోదు పత్రాన్ని అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు నాయకులు క్రియాశీల సభ్యత్వ నమోదును వేగవంతం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బైంసా మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బండారి అశోక్,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ జీవితంలో ప్రజల మన్ననలను పొందాలి

**ఉట్నూర్ ,నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ ఉద్యోగి తాము చేసే ఉద్యోగంలో ప్రజలకు మంచి సేవలు చేసి వారి మన్ననలు పొందాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు పటేల్ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గెడం నగేష్ అన్నారు. ఆదివారం ఉట్నూరులో గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్రావు పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడు పేదప్రజల అభ్యున్నతిని కోరాలన్నారు. పెదప్రజలకు మంచి సేవలు



చేస్తే వారు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు భీంరావు శేషజీవితాన్ని అయిరారోగ్యలతో జీవించాలని కోరారు. వివిధ పార్టీల నాయకులు సంఘాల నాయకులు పాల్గొన్నారు..

## ఆదివాసీగూడలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం

**ఉట్నూర్ ,నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మభొజ్జు పటేల్ ను ఆదిలాబాద్



జిల్లా తుడుందెబ్బ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని మావల మండలంలోని కొమరం భీమ్ కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసిలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి గ్రామములో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఆదివాసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## యువత కష్టపడి జీవితంలో ఉన్నతంగా ఎదగాలి

**ఉట్నూర్ ,నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నూతన ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఉట్నూర్ మండల మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుశీల్ కుమార్ మాట్లాడుతూ.. యువత కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగాల్లో కష్టపడి ప్రభుత్వం కొలువులు సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని




యువత జీవితంలో ఉన్నతంగా స్థిరపడి తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. మాలా సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతులు పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలి

**నేరడిగొండ నవంబర్, 3 సూర్య మేజర్ న్యూస్**

పశు పోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి రాథోడ్ జీవన్



అన్నారు.ఆదివారం రోజున మండలంలోని కుంటాల బి గోండు గూడ నందునాయక్ తండా గ్రామాల్లో సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ రైతు పశు పోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని,ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు పశుపోషకులు పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

**కాసిపేట, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పాఠశాల క్రీడా సామఖ్య (ఎస్ జి ఎఫ్) రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు.




ఆసిఫాబాద్ లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వహించిన అండర్-19 నెట్ బాల్, బాస్కెట్ బాల్ పోటీల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సీఈసీ విద్యార్థి కే.కృష్ణ , అండర్-19 ఖోఖో పోటీల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీ విద్యార్థి పి.ప్రశాంత్, ఖోఖో బాలికల అండర్-19 విభాగంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ ఎస్.శిరీష లు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి పతకాలు సాధించాలని సూచించారు.

## ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ఉట్నూర్ ,నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మభొజ్జు పటేల్ ఆదివారం ఫోన్ ఇన్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలకు ఫోన్ చేసి త్రాగునీరు, రోడ్ల తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాపాలన అందంచె ప్రభత్వం ఉందనీ కావున ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించి నియోజకవర్గంలోని అన్నిగ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్దిలో రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ఉన్నతంగ తీర్చిదిద్దడానికి కృషి చేస్తానన్నారు.



# ఘనంగా చిలుకలయ్య జాతర

## - భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

**పెంబి, నవంబర్ 03,సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలోని మందపల్లి గ్రామంలో చిలకలయ్య, కోరుగుట్టయ్య జాతర, కల్యాణ మహోత్సవంను అధివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు అగ్నిగుండాల్లో తిరుగుతూ వారి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం భక్తులు కేశఖండన,తులాభారాలు చేసి మొక్కులను తీర్చుకున్నారు. ఈ





జాతరకు పెంబి మండలంతో పాటు ఇతర మండలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ లోని దేవేందర్ రెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో జాతరకు వచ్చిన భక్తులకు పులిహోర ప్యాకెట్లు,వాటర్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు అర్జున్న,విష్ణు, భోజన,ముదిరాజ్ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ ఐఎఫ్టియు కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ సభ






**రామకృష్ణాపూర్, నవంబర్ 03, సూర్య మేజర్ న్యూస్.**

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం రామకృష్ణాపూంలోని స్థానిక ఐఎఫ్టి యు కార్యాలయంలో సిపిఐ( ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ కోల్‌బెల్ట్ ఏరియా కార్యదర్శి డి బ్రహ్మానందం అధ్యక్షతన అమరవీరుల సంస్కరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్‌కుమార్ మాట్లాడుతూభారత విప్లవోద్యమంలో నవంబర్ నెల ఎంతో ప్రాధాన్యత ప్రాముఖ్యత ఉన్నది భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం అనేకమంది కమ్యూనిస్టు విప్లవగాలు ఎక్కువమంది ప్రాణాలు అర్పించినది ఈ నెలలోనే అందుకే సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ స్థాయి నాయకులను కార్యకర్తలను స్మరిస్తూ నవంబర్ 1 నుండి 9 తేదీ వరకు అమరవీరుల సంస్మరణ సభలను ప్రతి ఏటా నిర్వహిస్తున్నది. వారి ఆదర్శాన్ని స్ఫూర్తిని నింపుకొని భవిష్యత్తు కార్యాచరణకు శపథం తీసుకుంటున్నది శ్రీకాకుళం గోదావరిలోయ పోరాటాలు మొదలుకొని నేటిదాకా అనేకమంది భారత విప్లవ అగ్రమ నాయకులు మెరికా లాంటి కార్యకర్తలు అసువులు బాశారు ప్రతిఘటన పోరాటం రూపశిల్పి అమరులు కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి, కామ్రేడ్ సత్యనారాయణ సింగ్‌లతోపాటు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, చారు మజుందార్, కొల్లా వెంకయ్య, విప్లవోద్యమ నిర్మాణ క్రమంలో అమరులయ్యారు. ఆనాటి ఇందిర ప్రభుత్వం ఎమర్జెన్సీ పేరుతో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పొట్ల రామ నరసయ్యను, నీలం రామచంద్ర రావు తో పాటు పి డి ఎస్ యు నిర్మాత జె.సి ఎస్. ప్రసాద్ ను నాయకులు శ్రీపాద శ్రీహరి తో పాటు అనేక మంది విప్లవకారులను పట్టుకొని తుపాకులతో కాల్చి చంపి ఎన్‌కౌంటర్ల పేరుతో చనిపోయారని బూటకంగా ప్రకటించింది. గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమంలో కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు భూస్వాముల గుండాలు పట్టుకుని కాల్చి చంపారు. సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరులకు ఈనెల 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నివాళులు అర్పించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఏరియా కమిటీ నాయకులు గజ్జి మల్లేష్, ఎం. జ్యోతి, వెంకటేష్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి అరుణ,పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీకాంత్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు అనిత, ఐఎఫ్‌టియు పట్టణ నాయకులు వెంకటేష్ శ్రీను, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాదచారుల వంతెన ఏర్పాటు చేయాలని అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో ఎంపీ కి వినతి

**మందమర్రి, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్.**

నిత్యం వేలాది మంది రాకపోకలతో రద్దీగా ఉండే పట్టణంలోని



యాపల్ ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ ప్రవాహ అడ్డంకులను దాటడానికి ప్రజల సౌకర్యార్థం జాతీయ రహదారిపై ప్రత్యేకంగా పాదచారుల వంతెన ఏర్పాటు చేయాలని కోరుతూ ది నేషనల్ అంబేద్కర్ సేన నాయకులు ఎంపీ గడ్డం వంశీకృష్ణకు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారిపై వంతెన ఏర్పాటు చేయడం వలన ఎర్రగుంటపల్లి, యాపల్, రామాలయం, పోచమ్మ బస్తీ, అంగడి బజార్, సెగ్యం బస్తీ వాసులకు బెల్లంపల్లి, కాగజ్ నగర్, ఆసిఫాబాద్ లాంటి పట్టణాలకు వెళ్ళే ప్రయాణీకులకు, ఇరువైపులా రాకపోకలు సాగించే పాదచారులకు కూడ సౌకర్యంగా ఉంటుందని, రోడ్డుకు అవతలి వైపు వెళ్లేందుకు దగ్గరలో ఎలాంటి దారి లేదని, అవతలి వైపుకు వెళ్ళాలంటే అర కిలోమీటరు మేర దూరం వెళ్లి రావల్సి వస్తుందని, దీనివల్ల ప్రజలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలు, విద్యార్థులు, ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికే ఈ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగాయని, వంతెన నిర్మించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణం కలిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగపిండి రాజేష్ కుమార్, జిల్లా అధ్యక్షుడు పసుపునూటి రమేష్, జిల్లా ముఖ్య సలహాదారులు తుంగపిండి రాము, జిల్లా కోఆర్డినేటర్ గోర్కాటి సురేష్, మండల అధ్యక్షుడు జూల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొలిపాక సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శి దూడపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యస్నానం కోసం పోటెత్తిన భక్తులు

**నిర్మల్ ప్రతినిధి (బాసర్ )నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

కార్తిక మాసం ప్రారంభం , ఆదివారం కావడంతో బాసరలోని గోదావరి నది వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు భక్తులు పోటెత్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర నుంచి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుంచే గోదావరి నదిలో పుణ్య స్నానాలు చేసి కార్తిక దీపాలు వదులుతున్నారు. అనంతరం సరస్వతి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రయాణికుల సౌకర్యం కోసం సిమెంట్ బెంచీల ఏర్పాటు - లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ సొత్కు సుదర్శన్

**మందమర్రి, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో కూర్చోవడానికి బెంచీలు




లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆఫ్ మందమర్రి ఆధ్వర్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం 12 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశామని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సోత్కు సుదర్శన్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ లో బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ప్రయాణ ప్రాంగణాల్లో ఎక్కాల్సిన బస్సు వచ్చేవరకు నిరీక్షించే ప్రయాణికులు కూర్చోవడానికి వీలుగా పాత బస్టాండ్ ప్రాంతంలో తొమ్మిది బెంచీలు, మున్సిపల్ కార్యాలయం ఎదుట గల బస్టాప్ సమీపంలో మూడు బెంచీలు మొత్తంగా 12 బెంచీలు ఏర్పాటు చేశామని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రపంచ వ్యాప్తంగా 210 దేశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వికలాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలను ప్రయాణీకులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ కౌట్ల అనిత, లయన్స్ క్లబ్ మందమర్రి అధ్యక్షుడు కొక్కుల మధు, కార్యదర్శి సొత్కు రత్న జానకి, మొదటి ఉపాధ్యక్షుడు పెంద్యాల గౌతం చారి, సభ్యులు కొక్కుల కేదారి, మొగల్ రమేష్, ఎండి నిజాం, నోముల ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్, ఎండి హఫీస్, చంద్రయ్య, జక్కుల శేఖర్, ఉదయ్ రాజు, కొమురయ్య, ఎండి సుకూర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## నిర్మల్ జిల్లాలో రేపు మీ సేవ కేంద్రాలు బంద్

**నిర్మల్ నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో సోమవారం మీ సేవ కేంద్రాలను తాత్కాలికంగా బంద్ చేస్తున్నట్లు రాష్ట్ర మీ సేవ ఉపాధ్యక్షుడు పవన్ కుమార్ తెలిపారు. సోమవారం హైదరాబాద్లో మీ సేవ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా అందరూ వేడుకల్లో పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ప్రజలు సహకరించాలని కోరారు. మంగళవారం యథావిధిగా కార్యాలయాలు కొనసాగుతాయన్నారు.

## కార్మికుల అనుమతి లేకుండా యూనియన్ పేరిట చందా వసూలు తగదు - సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు

**మందమర్రి, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్.**



కార్మికుల అనుమతి లేకుండా యూనియన్ చందా పేరిట వేతనం నుండి 500రూపాయలు ఎలా రికవరీ చేస్తారని సింగరేణి యాజమాన్యాన్ని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల అనుమతితోనే సింగరేణి యాజమాన్యం చందా రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘానికి కొంతమంది కార్మికుల అనుమతి లేకుండా అక్టోబర్ నెల వేతనం నుండి ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున టెంపుల్ రికవరీ కోడ్ 1835 పై వేతనాన్ని రికవరీ చేసినట్లుగా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. కార్మికుని అనుమతితో అతని జీతం నుండి యూనియన్ చందా కొరకు 1875 యూనియన్ కోడ్ మీద రికవరీ చేయాలే తప్ప కార్మికుల అనుమతి లేకుండా టెంపుల్ కమిటీ కోడ్ 1835 పేరిట రికవరీ చేయడం యాజమాన్యానికి తగదని అన్నారు. కార్మికుల రికవరీకీ సంబంధించిన ఆథరైజేషన్, స్టేట్మెంట్ తో సరిచూడకుండా, వేతనాల నుండి ఏకపక్షంగా డబ్బులు రికవరీ చేయడం సరైన పద్ధతి కాదని, దీనికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఎవరైతే ఆథరైజేషన్ రికవరీ కొరకు అనుమతించలేదో యాజమాన్యం పూర్తి తనిఖీ చేసుకొని, వారందరికీ ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి విషయాలలో పారిశ్రామిక సంబంధాల ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉందని మంద నరసింహారావు పేర్కొన్నారు.

## ఘనంగా నివాళులర్పించిన క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు

**రామకృష్ణాపూర్, నవంబర్ 03, సూర్య మేజర్ న్యూస్.**



చెన్నూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ తండ్రి గొడిశెల రాజలింగు దశదినకర్మ ఆదివారం తన స్వగృహం గ్రీన్ హోమ్స్ తీగల గుట్టపల్లి నగ్నూర్ కరీంనగర్‌లో నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి చెన్నూర్ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీ సీనియర్ నాయకులు, క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిలు మాల్ల గట్టయ్య, కార్యదర్శి గంగారపు గౌతమ్ కుమార్, కార్యనిర్వాహణ అధ్యక్షులు ఆరెల్లి గోపికృష్ణ, ఉపాధ్యక్షులు నాంపల్లి గట్టయ్య, ప్రచార కార్యదర్శి కొండా శ్రీనివాస్,ఎన్ శ్రీనాథ్ హాజరై అతని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

**పెంబి, నవంబర్ 03,సూర్య మేజర్ న్యూస్:**

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్యకు పాల్పడి మరణించిన ఘటన పెంబి మండలంలోని ఇటిక్యాల గ్రామంలో జరిగింది. పెంబి ఎస్సై సాయి కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సీమల లింగన్న, సోమవ్వ దంపతుల కూతురు సీమల జయశ్రీ (17) గత రెండు సంవత్సరాల క్రితం తనకు ఆపెండెక్స్ ఆపరేషన్ అయినందున తాను ఇంటర్ చదువుతున్న సమయంలో పరీక్షలు రాయలేకపోయి ఇంట్లో ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని, అప్పటి నుండి తన తల్లి తండ్రులతో కలిసి వ్యవసాయ పనులకు వెళ్తూ ఉండేదని తెలిపారు. అయితే కొద్ది రోజుల క్రితం నుండి చదువుకు దూరం అయ్యానని తన తల్లి తండ్రులతో అంటూ ఉండేదని తెలిపారు. అయితే శనివారం తన తల్లి సోమవ్వతో కలిసి పత్తి చేనుకు వెళ్లిన జయశ్రీ అక్కడే పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడింది. అది గమనించిన ఆమె తల్లి తండ్రులు వెంటనే నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు, జయ శ్రీ తండ్రి లింగన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు.